بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ     وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 13.11.2015 (Telugu)

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కేవలము అల్లాహ్ కొరకే సోదరభావము, ప్రేమానురాగ ఉదాహరణ ఇవ్వదలచినచో హజ్రత్ మౌలానా హకీం నూరుద్దీన్ రజియల్లాహు తాలా అన్హు ఉదాహరణ ఇవ్వవచ్చును. విధేయత స్వీకరించిన తరువాత దానిని ఉత్తమ రీతిలో అవలంభించి సదా స్థిరముగా యుండుటకు హజ్రత్ మౌలానా నూరుద్దీన్ ఉదాహరణ ఇవ్వవచ్చును. ఇహలోక బంధుత్వములన్నిటిని మించి బైఅత్ హక్కు చెల్లించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో బంధమును జోడించు సర్వోత్తమ ఉదాహరణ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గారిదే.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 13.11.2015 తేదీన మస్జిద్ బైతుల్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్హు గురించి కొంచమైనా చదివిన లేదా వినిన వ్యక్తికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారికి గల అభిమానము తెలుసు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కేవలము అల్లాహ్ కొరకే సోదరభావము, ప్రేమానురాగ ఉదాహరణ ఇవ్వదలచినచో హజ్రత్ మౌలానా హకీం నూరుద్దీన్ (రజి) ఉదాహరణ ఇవ్వవచ్చును. విధేయత స్వీకరించిన తరువాత దానిని మహోన్నత రీతిలో అవలంభించి సదా స్థిరముగా యుండుటకు హజ్రత్ మౌలానా నూరుద్దీన్ ఉదాహరణ ఇవ్వవచ్చును. ఇహలోక బంధుత్వములన్నిటిని మించి బైఅత్ హక్కు చెల్లించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో బంధమును జోడించు సర్వోత్తమ ఉదాహరణ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గారిదే. హజ్రత్ హకీముల్ ఉమ్మత్ మౌలానా నూరుద్దీన్ (రజి) సేవకుని సాటిలేని ఉదాహరణ నెలకొల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందట వినయ, విధేయత ఉత్తమోత్తమ ఉదాహరణ ఎవరిదైనా కనిపించినచో అహ్మదియ్య జమాఅత్ చరిత్రలో దీనిని గొప్ప ఉదాహరణ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ నెలకొల్పిరి. తద్వారా వర్తమాన ఇమామ్ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఎవరు పొందని, ఎవరికి లభించని సత్కారము వారికి లభించినది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గురించి వారు అలైహిస్సలాం ఇట్లనిరి. "چہ خوش بودے اگر ہر یک زامت نور دیں بودے" అనగా సమాజములోని ప్రతి ఒక్కరు నూరుద్దీన్ వలె అయినచో ఎంత బాగుండును.

ప్రతి ఒక్కరు నూరుద్దీన్‌గా మారినచో విప్లవము ఏర్పడునని వర్తమాన ఇమామ్ తనను విశ్వసించిన వారి కొరకు ప్రతి విషయములో హజ్రత్ మౌలానా నూరుద్దీన్ ప్రామాణికమును నిర్ణయించిరి. హజ్రత్ హకీమ్ మౌలానా నూరుద్దీన్ (రజి) పలు సంఘటనలను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రస్తావించిరి. ఈ సంఘటనలను విని యజమాని – బానిస, గురువు – శిశువుని మధ్య ఇరు వైపుల గల సంబంధము, ప్రేమ ఉదాహరణలు కనిపించును. వినయ, విధేయత ఉదాహరణలు కూడ కనిపించును. స్వచ్ఛత, విశ్వసనీయత ఉదాహరణలు కూడ కనిపించును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ త్యాగముల ప్రామాణికము, విధేయత అతి గొప్ప ఉదాహరణలను ప్రస్తావించుచు ఒక చోట హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వారొకసారి ఖాదియాన్ వచ్చినప్పుడు 'మీరు మీ స్వస్థలం వెళ్లినచో తమ గౌరవము కోల్పోవుదురని మీ గురించి దైవవాణి అందినదని' వారితో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. ఆ తరువాత వారు స్వస్థలం తిరిగిపోవు ఆలోచనను పూర్తిగా విరమించుకొనిరి. అప్పుడు వారు తమ స్వస్థలం భేరలో ఒక అద్భుత గృహము నిర్మించుచుండిరి. ఒక సారి వెళ్లి గృహమును పరిశీలించి రాగలరని కొందరు మిత్రులు కూడ అనిరి. వారిట్లు బదులిచ్చిరి. నేను దానిని అల్లాహ్ తాలా కొరకు వీడినాను, కనుక దానిని చూడవలసిన అవసరమేమున్నది.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు మరో సంఘటన తెలుపుచు ఇట్లనిరి. అన్జుమన్ పలు సభ్యులు తమను తాము మేధావులుగా భావించడం మొదలైనప్పుడు ఇహలోక కోరిక అధికమగుచుండెను. అన్జుమన్‌లో ప్రవేశపెట్టిన అనేక సమస్యలలో సామాన్యముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్, హజ్రత్

ముస్లిహ్ మౌవూద్ అభిప్రాయము ఒకే విధముగా యుండెడిది. ఇతర పెద్ద సభ్యుల అభిప్రాయము విభిన్నముగా యుండెడిది. ఇటువంటి సందర్భములలోనే ఒకసారి తాలీముల్ ఇస్లాం ఉన్నత పాఠశాలను మూసివేయాలను సమస్య ప్రవేశపెట్టబడెను. దీనిని మూసివేయకూడదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ తెలుపగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ అభిప్రాయము కూడ మూసివేయకూడదనే యుండెను. ఈ సంఘటన గురించి వాడీ వేడీగా చర్చ జరుగుచుండెను. అంతిమ తీర్మానము కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్ద ప్రవేశపెట్టబడవలసి యుండెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గౌరవము వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందట మాట్లాడలేక పోయేవారు. అందుకే వారు నన్ను కారణము, ఆయుధముగా చేసుకొనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చేరవేయుటకు వారు నాకు విషయము చెప్పేవారు. తుదకు అల్లాహ్ తాలా మాకు విజయము నొసంగెను. దీనితో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందట హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ మాట్లాడే గౌరవము, మర్యాద తెలియును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ వివేకమును, విశ్వాసమును ప్రస్తావించుచు జాతులు ఎలా సిద్ధమగునని తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఒక చోట ఇట్లనిరి. ప్రజలతో జాతులు తయారవును. జాతులతో ప్రజలు తయారగుదురు. గొప్ప మేధావులు, సత్పురుషులు జాతులకు ఎంతో మేలు కలిగింతురు. గొప్ప సదుద్దేశములు వివేకుల చేతికి వచ్చి చాలా ఉపయోగమైనవిగా ఋజువగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఒక జమాఅత్ సిద్ధము చేసిరనిరి. వారితో కూడ అల్లాహ్ తాలా ఇటులనే వ్యవహరించెను. వారి ప్రకటన ఆరంభములోనే తమ స్వంత ప్రతిభతో ఉత్తమ సేవలందించగల కొందరు వ్యక్తులు వారిని విశ్వసించిరి. అల్లాహ్ తాలా వారికి అప్పగించిన ఈ కార్యములో వారికి సహకరించేవారు. వారిలో ఒకరు హజ్రత్ ఖలీపతుల్ మసీహుల్ అవ్వల్ కూడ యుండిరి. ఒక వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి అపోహ కలిగియుండెను. వారి పుస్తకములలో ప్రవక్తృత్వము కొనసాగుచున్నదని చదివి అతడు కొందరిని తన వెంట తీసుకొని నడుచుకొంటూ హజ్రత్ మౌల్వీ గారి వద్దకు చేరుకొనెను. వారి వద్దకు చేరుకున్న తరువాత హజ్రత్ మౌల్వీ గారితో ఇట్లనెను. నేను ఈ కాలము కొరకు ప్రవక్తగా చేసి పంపబడినాను, రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వము కొనసాగుచున్నదని ఎవరైనా ప్రకటించినచో అతని గురించి మీ అభిప్రాయమేమిటి? మజ్రత్ ఖలీఫా అవ్వల్ ఇట్లనిరి. ప్రకటనకర్త ఇందుకు అర్హుడా కాదా అను స్థితిపై ఈ ప్రశ్న సమాధానము ఆధారపడియున్నది. ఈ ప్రకటన చేయు వ్యక్తి సత్యవంతుడు కానిచో అతడు అసత్యుడని మనమనవచ్చును. ప్రకటనకర్త సత్యవంతుడు అయినచో నాదే పొరపాటని నేను భావింతును. వాస్తవానికి ప్రవక్త అవతరించవచ్చును. నిస్సందేహముగా మిర్జా గారు వ్రాసినందంతయు సమంజసమే. నేను దానిని విశ్వసించుచున్నాను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. ఒక పీర్ గారికి అభిమానురాలిగా యున్న హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) ఒక సోదరి ఖాదియాన్ వచ్చి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. నీకేమైనది ? నీవెందుకు మిర్జా గారి బైఅత్ చేసినావు. మిర్జా గారిని నమ్మినచో ప్రళయ దినమున నాకు చెప్పు దెబ్బలు పడును. అందుకే బైఅత్ చేసినాను. కాని ఆ రోజు మీరేమి చేయుదురు. పీర్ గారిట్లనిరి. ఇది నూరుద్దీన్ పని యున్నట్లున్నది. అతడే నీకు నేర్పించి నా దగ్గరికి పంపినాడు. కాని ఈ విషయములో నీవు భయపడాల్సిన అవసరం లేదు. ప్రళయ దినము వచ్చినప్పుడు సత్పథ వంతెన వద్ద ప్రజలందరు ఏకమగుదురు. నీ పాపములన్ని నేను ఎత్తుకుందును. నీవు చకా చకా స్వర్గములోకి వెళ్లిపొమ్ము. ఆమె ఇట్లనిరి. పీర్ గారు! మేము స్వర్గములో ప్రవేశింతుము. కాని మీ సంగతి ఏమగును ? వారిట్లనిరి. దేవదూతలు నా వద్దకు వచ్చినప్పుడు నేను వారికి పెద్ద పెద్ద కనులు చూపుచు మా తాత ఇమామ్ హుసేన్ అమరత్వము సరిపోలేదని నేడు ప్రళయ దినమున మమ్ములను ఇబ్బంది పెడుచున్నారా? అని అందును. ఇది విని దేవదూతలు పశ్చత్తాపపడి పారిపోవుదురు. మేము కూడ ఎగురుచు స్వర్గములో ప్రవేశింతుము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ నిరాడంబరత, విధేయతలను ప్రస్తావించుచు ఒక చోట హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. మేము స్వయముగా వారిని చూచినాము. వారు సమావేశములో ఎంతో విధేయతతో కూర్చునేవారు. ఒకసారి సమావేశములో వివాహముల చర్చ జరుగుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. మౌల్వీ గారు! అధిక సంతానము ద్వారా కూడ జమాఅత్ పెరుగుటకు కారణమగును. జమాఅత్ మిత్రులు ఒకటి కంటే ఎక్కువ వివాహములు చేసుకోవడంతో కూడ జమాఅత్ పెరగవచ్చును. హజ్రత్ ఖలీఫా అవ్వల్ మోకాళ్ల నుండి తల లేపి హుజూర్! నేను మీ ఆదేశమును శిరసావహించుటకు సిద్ధముగా యున్నాను. కాని ఈ వయసులో ఏ వ్యక్తి కూడ తన కూతురును నాకివ్వడానికి సిద్ధము కాదు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్

అలైహిస్సలాం హాస్యించిరి. ఈ వినమ్రత, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గౌరవము వలన వారికీ స్థానము లభించెను. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాక! ప్రపంచమంతా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వ్యతిరేకంగా యున్నప్పుడు వారు వారిని విశ్వసించిరి. జమాఅత్ పెరుగుటకు అధిక సంతానము కూడ ఒక కారణమగునను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం విషయమును ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మా వివాహములను కుదిర్చే సమయమున అన్నిటికంటే ముందు ఫలానా వ్యక్తికి ఎంత సంతానమని, వారికి సోదరులెందరు, వారి సంతానమెంత అని తెలుసుకునేవారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. ఇప్పుడు కూడ నేను నాతో సలహా తీసుకునే కొందరికి సంబంధము చూసే చోట సంతానమెంతో చూడగలరని సలహా ఇస్తుంటాను. నేటి ప్రపంచములో కుటుంబ నియంత్రణపై అధిక శ్రద్ధ చూపుచున్నారు. ఇటువైపు అధిక శ్రద్ధ చూపబడిన దేశములలో ఇది పొరపాటను భావము పెరుగుచున్నది. మానవుడు ప్రకృతిని ఎదురించుటకు ప్రయత్నించినప్పుడు సమస్యలు ఎదురగును. ఇదొక పరోక్ష విషయము మధ్యలో ప్రస్తావించినాను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ వినమ్రత, నిరాడంబరత, విధేయతను తెలుపు మరో సంఘటనను ప్రస్తావించుచు ఒక చోట హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. సేవకు వివిధ సామాగ్రి అవసరముండును. భోజనము వండవలసిన అవసరముండును. మొదట్లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు అతిథులు వచ్చినప్పుడు కిరాణ వస్తువులు మొ॥ తేవలసియెండెడిది. ఈ పనులను మా కుటుంబ సభ్యులు మాత్రమే చేయలేరను విషయము విధితమే. కనుక జమాఅత్ సభ్యులు కలిసి ఆ పనులను నిర్వహించేవారు. అప్పుడు విడిగా సత్రము ఏర్పాటు కాలేదు. ఇంధనము వచ్చినప్పుడు లోన అనగా స్టోర్‌లో వేయవలసియుండెడిది. ఇంధనము వచ్చినది ఎవరైనా యున్నచో వచ్చి ఇంధనము లోన వేయగలరని పనిమనిషి పిలిచేది. ఒక సారి సత్రము కొరకు పిడకలు వచ్చెను. (వండుటకు ఉపయోగించే పిడకలు) మబ్బులు కమ్ముకొని కూడ యుండెను. పిడకలను లోపల పెట్టుటకు పనిమనిషి పిలిచెను. కాని ఎవరు శ్రద్ధ చూపలేదు. పనిమనిషి పిలుపు వైపు ఎవరు శ్రద్ధ వహించలేదని వారు గమనించి నేడు మేమే మనిషిగా మారుదామని అని, పిడకలను ఎత్తుకొని లోపల వేయడం మొదలు పెట్టిరి. వారిని చూచి మిగతా వారు కూడ వచ్చి, పిడకలను లోపల వేయడం మొదలు పెట్టిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గారి అభిమానమునకు ఒక సామెత ఇచ్చుచు ఇట్లనిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి)నకు చాలా ఆనందము కలిగినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ప్రస్తావించినప్పుడు మిర్జా అనేవారు. మా మిర్జా విషయమిదని అనేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇంకా ప్రకటన చేయనప్పటి ఆరంభ రోజుల విషయమిది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారికి సత్సంబంధములున్నందున ఈ పదము వారి నోటికి అలవాటైపోయినది.

ఇరువైపు వినమ్రత, అభిమానమునకు ఒక ఉదాహరణ. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్‌లో యున్న వినమ్రత అందరికి తెలిసినదే. హజ్రత్ మౌల్వీ గారు విహారమునకు వెళ్లరని ఒకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఫిర్యాదు చేసిరి. వారు రోజు వెళ్తారని వారనిరి. వారు విహారమునకు రోజు మనతో వస్తారు కాని మర్రి చెట్టు క్రింద కూర్చుంటారు. తిరిగి వచ్చే సమయమున మనలో చేరుతారని వారికి తెలుపబడెను. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎల్లప్పుడు హజ్రత్ ఖలీఫా అవ్వల్‌ను తమ వెంట తీసెకెళ్లేవారు. వారు వేగముగా వెళ్లినప్పుడు హజ్రత్ ఖలీఫా అవ్వల్ వెనుక యుండిపోయేవారు. వారు నడుచుకుంటూ నిలబడి మౌల్వీ గారు ఫలానా విషయము ఎట్లు గలదని అడిగేవారు. మౌల్వీ గారు వేగముగా నడిచి వారి వద్దకు చేరేవారు. కొద్ది సమయము తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల వేగముగా నడవడం మొదలు పెట్టేవారు. కొంత దూరము పోయిన తరువాత మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిలబడి, మౌల్వీ గారు ఫలానా విషయము ఎట్లు గలదని అడిగేవారు. వివిధ విషయములు మాట్లాడుకునేవారు. మౌల్వీ గారు వేగముగా నడిచి వారి వద్దకు చేరేవారు. వేగముగా నడిచినందుకు వణుకుచుండేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని తమ వెంట వుంచుకునేవారు. 30, 40 గజములు నడిచి మరల మౌల్వీ గారు వెనుకబడిపోయేవారు. మరల వారు మౌల్వీ గారిని ఉద్ధేశించి ఏదో విషయము చెప్పేవారు. వారు వేగముగా వచ్చి వారితో కలిసిపోయేవారు. మౌల్వీగారికి వేగముగా నడిచే అలవాటు కావాలనే ఉద్ధేశము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు యుండెడిది.

హజ్రత్ ఖలీఫా అవ్వల్ వినమ్రత, నమ్మకమును సూచించు మరో సంఘటన ఇట్లు గలదు. హజ్రత్ మీర్

గారు తీవ్ర అనారోగ్యమునకు గురైరి. పెద్ద పేగుకు వాపు వచ్చెను. శస్త్ర చికిత్స చేయవలెనని వైద్యులు అభిప్రాయపడిరి. ఎట్లున్నా వెంటనే రాగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం టెలిగ్రామ్ పంపిరి. వారు ఆసుపత్రిలో కూర్చొనియుండిరి. కోట్ కూడ ధరించలేదు. నగదు కూడ లేకుండెను. వారు బహుశా హకీమ్ గులాం ముహమ్మద్ గారిని వెంట తీసుకొని నడుచుకొంటూ బటాలా చేరుకొని, స్టేషన్‌లో కూర్చొనిరి. నడవడంలో బలహీనులుగా యున్నను ఆజ్ఞ అందగానే బటాలా వరకు సుమారు 11 మైళ్ళు నడిచి చేరిరి. ఇప్పుడు కిరాయ ఎట్లు ఏర్పాటగునని హకీమ్ గారనిరి. ఇక్కడ కూర్చొనుము. అల్లాహ్ తాలా స్వయముగా ఏర్పాటు చేయునని హజ్రత్ ఖలీఫా అవ్వల్ అనిరి. నమ్మకమునకు ఇది ఉదాహరణ. ఇంతలోనే ఒక వ్యక్తి వచ్చి మీరే హకీమ్ నూరుద్దీన్ గారా అని అడిగిరి. అవునని వారనిరి. రైలు రావడానికి ఇంకా 10, 15 ని॥ల సమయమున్నది, మీ కొరకు నిరీక్షించవలెనని నేను స్టేషన్ మాస్టర్‌కు కూడ చెప్పినాను. నేను బటాలా తహసీల్దారున్ని. నా భార్య అనారోగ్యమునకు గురైనది. మీరు కొంచెం వచ్చి పరీక్షించగలరు. వారు వెళ్లి రోగిని చూచి, మందులు వ్రాసిచ్చి స్టేషన్ చేరుకొనిరి. తహసీల్దారు కూడ వెంట వచ్చి ఇట్లనెను. మీరు వెళ్లి రైలులో కూర్చోండి. నేను టికెట్ తీసుకొస్తాను. దానితో పాటు చిన్న కానుక అని 50 రూ॥లు కూడ ఇచ్చెను. వారు ఢిల్లీ చేరుకొని మీర్ గారికి వైద్యము చేసిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. ఇది సరియైన నమ్మక స్థానము. నమ్మకపు సరియైన స్థానమున యున్నవారు ఎవరిని అడగరు. అల్లాహ్ తాలా ప్రజల దృష్టిని ఇటువైపు మళ్లించి ఏర్పాటు చేయును. అల్లాహ్‌పై మ్మకమున్న వారు స్వయముగా ఎవరి వద్దకు వెళ్లరు. వారి అవసరాలను పూర్తి చేయుటకు అల్లాహ్ తాలా స్వయముగా ప్రజలను పంపును. ఈ నమ్మక అతి గొప్ప స్థానము వారు కలిగియుండిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. నాకింకా గుర్తున్నది. నేను మౌల్వీ గారితో వైద్యము చేయించుకున్నాను. నాకు చాలా లాభము కలిగినదని ఒక రోగి వచ్చి అనెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ రోజు అనారోగ్యముతో యుండిరి. వారు వెంటనే లేచి కూర్చొని, హజ్రత్ అమ్మాజాన్ రజియల్లాహు తాలా అన్‌హాతో ఇట్లనిరి. మౌల్వీ గారి హృదయములో అల్లాహ్ తాలా ఆలోచన కలిగించి ఇక్కడకి తీసుకొచ్చెను. వేలాది మంది వారితో లబ్ది పొందుచున్నారు. మౌల్వీ గారు ఇక్కడికి రానిచో వీరికి చికిత్స ఎవరు చేసేవారు. మౌల్వీ గారి ఉనికి కూడ అల్లాహ్ తాలా ఒక గొప్ప ఉపకారము. ఇది కృతజ్ఞత, అగౌరవము కాదు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ నిరాడంబరత ఉన్నత స్థాయిని ఒక అనుచరుని సూచనతో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లు తెలిపిరి. ఆ అనుచరుడిట్లనెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో భేటి అగుటకు నేనొకసారి వచ్చి యుంటిని. వారు మస్జిద్ ముబారక్‌లో ఉపస్థితులై యుండిరి. తలుపు వద్ద చెప్పులుండెను. సాధారణ దుస్తులు ధరించిన ఒక వ్యక్తి వచ్చి చెప్పుల వద్ద కూర్చొనెను. ఇతనొక చెప్పుల దొంగ అని నేను భావించితిని. నా చెప్పులు తీసుకొని పారిపోవునని నేను అటే చూడసాగితిని. కొంత కాలము తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిరి. వారి స్థానములో ఒక వ్యక్తి ఖలీఫా అయినట్లు నేను విన్నాను. కనుక నేను బైఅత్ చేయుటకు వచ్చి, నా హస్తమును ముందుకు చాపితిని. చెప్పుల దొంగగా భావించిన వ్యక్తినే అనగా ఖలీఫా అవ్వల్ నేను చూచితిని. అప్పుడు నేను పశ్చత్తాపపడితిని. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాక! వారి పేరున పీడనము సృష్టించువారికి కూడ వివేకము, తెలివి ప్రసాదించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అభిలాష మేరకు వారి ఉదాహరణతో మనము గుణపాఠము నేర్చుకొనువారమగు గాక!

నేడు మారిషస్ వార్షిక సభ కూడ మొదలగుచున్నది. మారిషస్‌లో అహ్మదియ్య జమాఅత్ స్థాపితమై వంద సం॥లు గడుచుచున్నవి. వారు తమ స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్నారు. అల్లాహ్ తాలా వారి ఈ సభను కూడ అన్ని విధాలా జయప్రదము చేయుగాక! ఈ వంద సం॥లు అక్కడ భవిష్యత్తులో నూతన ప్రగతికి నాంది అగుగాక! క్రొత్త క్రొత్త ప్రణాళికలు సిద్ధమగుగాక! పీడనము సృష్టించువారు కూడ అక్కడ కొందరున్నారు. అల్లాహ్ తాలా వారి నుండి జమాఅత్‌ను కాపాడుచు ప్రతి నష్టము నుండి రక్షించు గాక! సభను అన్ని విధాలా విజయవంతము చేయుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................